స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 6న జిల్లా సచివాలయంలో జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా నలు మూలల నుంచి తమ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వ్యయప్రయాసలకు ఓర్చి అర్జీదారులు రావద్దని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

అదానీ ఒప్పందాలు రద్దు చేయాలి

మోదాని పుస్తకావిష్కరణలో సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

మోదాని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు:

అంతర్జాతీయ ఆర్థిక నేరగాడైన అదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయాలని, ఆయనకు అప్పగించిన గంగవరం పోర్టుతోపాటు అదానీకి అప్పగించిన పోర్టులు, భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. ఆదివారం పలమనేరులో మోడీ, అదానీ అక్రమాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రచురించిన మోదానీ పుస్తకాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, జిల్లా నాయకులు గిరిధర్‌గుప్తా, ఓబుల్‌రాజు, భువనేశ్వరితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రోద్బలంతో అదానీ దేశ సంపదను లూటీ చేశారని, అనతికాలంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సంపన్నుడిగా ఎదిగాడని తెలిపారు. తీవ్ర అవినీతి, అక్రమాలతో అతి తక్కువకాలంలో ఎదిగిన అతనిపై ఓ కంపెనీ ఇచ్చిన నివేదికతో అథమస్థాయికి దిగజారిపోయాడని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలు చేయడంలో అదానీ మొదటిస్థానంలో ఉన్నాడని అన్నారు. కేంద్రంలో మోడీతోపాటు రాష్ట్రంలో జగన్ కూడా సహకరించారని, ప్రభుత్వ ఆస్తిగా ఉన్న గంగవరం పోర్టు వాటాలను కూడా కారుచౌకగా కట్టబెట్టారని విమర్శించారు. అదీ చాలదన్నట్లు కష్ణపట్నం పోర్టు, సోలార్ ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో వేల ఎకరాలు అదానీకి అప్పగిస్తున్నారని తెలిపారు. గంగవరం పోర్టులో ఉన్న 16శాతం వాటాను ఒక్కోషేరు రూ.120లకి కట్టబెట్టారని పేర్కొన్నారు. అలాగే విశాఖ పోర్టు నుండి ఎగుమతి, దిగుమతులు అయ్యే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కార్యకలాపాలను బలవంతంగా గంగవరం పోర్టు నుండి చేయిస్తున్నారని తెలిపారు. వాటాలు అమ్మడంతోపాటు అతనికి వ్యాపారమూ చేసి పెడుతున్నారని, దీన్ని అడ్డుకోవాలని అన్నారు. గంగవరం పోర్టు భద్రతాపరంగానూ కీలకమైందని, ఇక్కడ అదానీ కార్యకలాపాల వల్ల దేశ భద్రతకూ ముప్పు వస్తుందని వివరించారు. ఇప్పటికే ముంద్రా పోర్టులో పెద్దఎత్తున డ్రగ్స్‌తో సహా వేలకోట్ల అక్రమ వ్యాపారాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. 2019 నుంచి పన్నులు కూడా కట్టలేదని, హిండెన్‌బర్గ్ నివేదికతో దిమ్మతిరిగి ఇప్పుడు కడుతున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు కూడా విచారణకు కమిటీ వేసిందని తెలిపారు. అదానీకి వేలకోట్ల విలువైన భూములు కేటాయించిన ప్రభుత్వం అక్కడ రైతులకు మాత్రం తక్కువ మొత్తాన్ని ఇస్తూ, దోచుకునే అదానీకి మాత్రం వేలకోట్లు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. అదానీకి రాష్ట్రంలో పెద్దఎత్తున ఎందుకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారో ముఖ్యమంత్రి జగన్ కూడా వివరణ ఇవ్వాలని డిమాండు చేశారు. రాష్ట్రం విడిపోయినప్పటి నుండి ఎన్ని కంపెనీలు తెచ్చారని, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేయడానికి, ప్రలోభాలకు గురిచేసేందుకు ఇటువంటి తంతు చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ మోడీ, జగన్ కలిసి అదానీకి ఆస్తులు కట్టబెడుతున్నారని తెలిపారు. గ్యాస్ ధరలు పెంచారని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాన్ని మోపుతున్నారని వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులందరూ వైసిపికి ఓట్లు వేయకపోతే తమకు తెలుస్తుందని, వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి ధర్మాన ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులను బెదిరించడంపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులకు మద్దతుగా 9, 10 తేదీల్లో దీక్షలు

సిపిఎస్‌పై ఉద్యోగుల ఆందోళన న్యాయమైందని వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు, ధర్నాలు చేపడతామని ప్రకటించారు. ప్రజలు కూడా ఈ సమస్యపై ఆందోళన చేస్తున్న వారికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, జయంతి, ధనలక్ష్మి, రాజా, సుధాకర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అర్బన్, రూరల్ సేవలు ఎన్నటికో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

చిత్తూరు అర్బన్, రూరల్ కలిపి ఒకే మండలంగా రెవెన్యూ వ్యవస్థలో మార్పులు తీసుకొస్తూ చిత్తూరు అర్బన్, రూరల్ రెండు మండలాలుగా విభజించి ప్రజలకు రెవెన్యూ సేవలు విస్తృతం చేసేలా ప్రభుత్వం గెజిట్ నెంబర్ 256 తీసుకొచ్చింది. నెలరోజుల్లో అభ్యంతరాలు స్వీకరణకు గడువు పెట్టింది. రెండు మండలాల ఏర్పాటుకు నేటి వరకు ఎలాంటి అభ్యతరాలు అందలేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. రెండు మండలాల ఏర్పాటుతో పెద్ద మండలంగా ఉన్న చిత్తూరు అర్బన్, రూరల్ రెండు మండలాలుగా ఏర్పడం రెవెన్యూ సేవలు పొందేందుకు వీలు కలుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. రెండు మండలాల ఏర్పాటుకు గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం త్వరగా కొత్త మండల ఏర్పాటు సిబ్బంది, కార్యాలయ నిర్మాణం వేగవంతం చేయాలని కోరుతున్నారు. రూరల్ మండల కార్యాలయం రూరల్ మండలంలోని గ్రామాలకు సమీపంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

విభజన ఇలా...

చిత్తూరుఅర్బన్ పరిధిలోకి 15 రెవెన్యూ గ్రామాలను తీసుకొచ్చారు. తిమ్మసముద్రం, కట్టమంచి, గాండ్లపల్లి, చిత్తూరు, గ్రీమ్స్‌పేట, ఇరువారం, అనుపల్లిపార్ట్, అనుపల్లి, మాపాక్షి, మాపాక్షిపార్ట్, నగరిపల్లి, లక్ష్మాంబపురం, మురకంబట్టు, మంగసముద్రం, దొడ్డిపల్లి. చిత్తూరు రూరల్ మండల పరిధిలో 26 గ్రామాలు తెనబండ, దిగువమాసపల్లి, ముత్తూకూరు, అనగల్లు, పాలూరు, బిఎన్ఆర్‌పేట, అయనవేడు, అరతల, 194 బండపల్లి, గువ్వకల్లు, పెద్దిశెట్టిపల్లి, తుమ్మింద, సిద్ధంపల్లి, గొల్లపల్లి, వరదరాజులపల్లి, పెరుమాళ్లకండ్రిగ, చితంలగుంట, తాళంబేడు, కృష్ణాపురం, అనంతాపురం, పచ్చనపల్లి, వెంకటాపురం, కురిచివేడు, అలుకురుపల్లి, 33 వెంకటాపురం, శెట్టియప్పతంగాల్ గ్రామాలను తీసుకొచ్చారు.



54,949 ఎకరాల్లో ఒకే మండలం..

చిత్తూరు మండలం 54,949 ఎకరాల్లో 41 రెవెన్యూ గ్రామాలకు చిత్తూరు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తహాశీల్దార్ కార్యాలయం ఒక్కటే పలు గ్రామాలకు దూరంగా తహాశీల్దార్ కార్యాలయం ఉండటంతో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడం, ప్రభుత్వసేవలు పొందేందుకు మారుమూల గ్రామీణ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. దీర్ఘకాలికంగా రాజకీయ పార్టీలు, ప్రజలు రెండు మండలాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం నెల రోజుల క్రితం రెండు మండలాల ఏర్పాటుకు గెజిట్ విడుదల చేయడంపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూనే వేగంగా రూరల్ మండలాన్ని ఏర్పాటు చేసి రెవెన్యూ సేవలు అందించాలని కోరుతున్నారు.

తాగునీటి సమస్యలపై అప్రమత్తం

డిపిఒ లక్ష్మితో ప్రజాశక్తి ఇంటర్వ్యూ

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- వి.కోట:

జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పాలకవర్గాలకు రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తైన సందర్భంగా 'ప్రజాశక్తి' దినపత్రికతో డిపిఒ లక్ష్మి ముఖాముఖి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తమ పరిధిలోని అన్నిరంగాల్లో నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో అధిగమిస్తామన్నారు.

ప్రజాశక్తి: రాబోవు వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకునే చర్యలేమిటి?

డిపిఒ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోవు వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. తాగునీటి ట్యాంకులను 15రోజులకు ఒకసారి తప్పనిసరిగా శుభ్రంచేసి క్లోరినేషన్ చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని తాగునీటి పైపులను పరిశీలించి లీకేజీలకు మరమ్మతులు చేసి నీటి సరఫరా చేయాలని ఆదేశించామన్నారు. అలాగే జనసాంద్రత అధికంగా ఉన్న కూడళ్లలో చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రజాశక్తి : పన్నుల వసూళ్లలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

డిపిఒ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న తరుణంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 73శాతం పన్నుల వసూళ్లు జరిగాయని, వందశాతం పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాము.

ప్రజాశక్తి: పరిసరాల పరిశుభ్రత, జగనన్న స్వచ్ఛ సంకల్పంపై తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

డిపిఒ : ప్రతి సచివాలయ పరిధిలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి సేకరించే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వాడుకలోకి తీసుకొచ్చేందుకు ఈవోఆర్డీ, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వీటితో ప్రజారోగ్యం మెరుగుపడటంతో పాటు గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు.

ప్రజాశక్తి: గ్రామపంచాయతీల ఆర్థిక బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

డిపిఒ లక్ష్మి

డిపిఒ : గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం అందించే గ్రాండ్లతోపాటు తమ పరిధిలో అందుబాటులో ఉన్న అన్ని ఆదాయ వనరులను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకొని గ్రామపంచాయతీల ఆర్థిక బలోపేతానికి కృషిచేయాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. 100శాతం పన్నులు వసూళ్లతో పాటు, చేపల చెరువుల వేలం, పంచాయతీ దుకాణ సముదాయాల వేలం అందుబాటులో ఉన్న క్వారీల ద్వారా ఆదాయాలు సమకూర్చుకోవాల్సిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీలపై ఉందన్నారు.

స్నేక్ హితుడు

● పాములు పట్టడంలో ప్రావీణ్యుడు ● సురక్షితంగా అడవుల్లో వదిలేస్తూ..

● వందలాది కుటుంబాలకు సాయం ● జీవన వైవిధ్య రక్షణపై అవగాహన ● ప్రశంసలందుకుంటున్న శ్రీకాంత్

పుత్తూరు మండలం తడుకు గ్రామంలోని ఓ ఇంట్లో పది అడుగుల నాగుపాము దూరింది. గమనించిన ఆ ఇంట్లోనినో మహిళ కేకలు వేసి కళ్లు తిరిగి పడిపోయింది. చుట్టు పక్కలవారు భయాందోళకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు స్నేక్ క్యాచర్ శ్రీకాంత్‌కు ఫోన్ చేశారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న శ్రీకాంత్ ఎంతో ఓర్పుగా కొండ విలువను పట్టుకున్నారు. క్షేమంగా సమీపంలోని అడవిలో వదిలిపెట్టాడు. గ్రామస్థుల అభినందనలు అందుకున్నాడు. ఇలా సుమారు 600 లకు పైగా పాములను పట్టుకుని శ్రీకాంత్ వందలాది కుటుంబాలకు ఊపిరి పోశారు.

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

పాము పేరు తలుచుకుంటేనే ఒళ్లు జలదరిస్తుంది. బుస వినిపిస్తేనే భయంతో శరీరం వణికిపోతుంది. కంటికి కనిపిస్తే గుండె ఆగినంత పనవుతుంది. అయితే శ్రీకాంత్ మాత్రం పాముల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు దూసుకెళ్తారు. జనావాసాల్లోకి ప్రవేశించిన సర్పా లను పట్టుకుని సురక్షితంగా అటవీప్రాంతాల్లో వదిలి పెడతారు. జీవవైవిధ్య రక్షణలో పాముల పాత్ర కీలకమని అవగాహన కల్పిస్తున్నాడు. వాటి జోలికి వెళ్లనంత వరకు ఎవరికీ హాని చేయవని చెబుతున్నాడు కార్వేటినగరానికి చెందిన స్నేక్ క్యాచర్ శ్రీకాంత్.

చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండల కేంద్రానికి చెందిన రమేష్, కుమారి దంపతుల కుమారుడు వేలూరు శ్రీకాంత్. పదోతరగతి చదివే సమయంలోనే తండ్రి మతి చెందారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో

ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న శ్రీకాంత్

అటెండర్‌గా పనిచేస్తూ మరణించిన భర్త ఉద్యోగాన్ని పొందిన తల్లి కష్టపడి శ్రీకాంత్‌ను చదివించింది. అయితే అమ్మకు ఆదరువుగా ఉండాలని తపనతో ఇంటర్ విద్యతోనే ఆగిపోయాడు. అనంతరం అటవీశాఖలో కాంట్రాక్టు ఉద్యోగానికి ఎంపిక య్యాడు. గత 11 ఏళ్లగా పుత్తూరు మండలం తడుకు చెక్‌పోస్టులో ప్రొటెక్టర్‌గా తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈక్రమంలోనే పుత్తూరు రేంజర్ సుబ్రహ్మణ్యయ సహకారంతో నాలుగేళ్ల క్రితం పాముల పట్టడంలో శిక్షణ పొందాడు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వందలాది పాములను పట్టి అడవుల్లో విడిచిపెట్టాడు. శ్రీకాంత్ తన పనితీరుతో పలుమార్లు ఉన్నతాధికారుల నుంచి రివార్డులు సైతం అందుకున్నాడు.

ప్రజల ప్రాణాలకు భరోసా..!

ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇళ్లల్లోకి చొరబడ్డ పాముల కదలికలను పసిగట్టి చాకచక్యంగా పట్టుకోగల సమర్థుడు శ్రీకాంత్. అలా ఇప్పటి వరకు వివిధ రకాల పాములు పట్టుకున్నారు. వీటిలో ప్రమాదకర పాములు రక్త పింజరి , కట్లపాము, జరిపోతు, కొండచిలువలు ఉన్నాయి. పుత్తూరు, నగరి, పిచ్చాటూరు, నారాయణవనం, కార్వేటినగరం, నింద్ర విజయపురం, వడమాలపేట పరిసర ప్రాంతాల్లో ఎక్కడ పాముల నుంచి కాపాడాలని సమాచారం అందుకున్న వెంటనే అక్కడ ప్రత్యక్షమై వారికి ప్రాణాలకు భరోసా కల్పిస్తున్నాడు. ఎక్కడ పాము కనిపించినా ప్రజలకు శ్రీకాంత్ పేరే గుర్తుకు రావడం గమనార్హం.

జీవవైవిధ్య రక్షణకు పాములే కీలక పాత్ర

జీవవైవిధ్య రక్షణకు పాములే కీలక పాత్ర. పాములను ఎవరూ కొట్టకండి. వాటిని ఏమీ అన కుంటే ఏమీ చేయవు. పాములను చంపితే నేను తట్టుకోలేను. పాములు సాధారణంగా మనుషులకు హాని చేయవు. కేవలం భయపెట్టడానికి మాత్రమే బుస కొడుతాయి. కొట్టాలని చూస్తేను కాటేస్తాయి. పా ములు కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలి. లేకుంటే పాములు పట్టేవాళ్లను పిలిపించాలి. ఫోన్‌నంబరు 8374 600 964 తనకు సమాచారం అందించినా సాయం అందిస్తాను

- వేలూరు శ్రీకాంత్, స్నేక్ క్యాచర్, పుత్తూరు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళా కవులు, కళాకారులను సన్మానిస్తున్న మన సంస్కృతి కళా సంస్థ నిర్వాహకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మన సంస్కృతి కళా సంస్థ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కవులు, కళాకారులను సన్మానించారు. ఈసందర్భంగా కవులు, కళాకారులు పాడిన సామాజిక చైతన్య గీతాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ప్రతి ఏటా మన సంస్కృతి కళా సంస్థ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తూ కవులు, కళాకారులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మహిళలు అన్నిరంగాలతో పాటు సాహిత్య రంగంలో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు సహదేవ నాయుడు, రెడ్డెప్ప, శ్యామలాదేవి, ప్రసూన, రుక్మిణిరెడ్డి, విజయలక్ష్మి, రాధ, యశోద, రెడ్డమ్మ, కవిత, మిట్టాలక్ష్మి, గల్లా మాధవి, కృష్ణవేణి, శాంతకుమారి, పలువురు కవులు, కళాకారులు పాల్గొన్నారు,

యథావిధిగా పోలీసు స్పందన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ప్రతి సోమవారం పోలీస్‌శాఖ నిర్వహించే స్పందన కార్యక్రమం ఈ సోమవారం కూడా యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్‌శాఖకు సంబంధించిన సమస్యలపై పాత ఎస్పీ కార్యాయలంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయాలని కోరారు.

21 ఆశాల ధర్నాను విజయవంతం చేయండి

సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య పిలుపు

ప్రజాశక్తి- పలమనేరు: ఈనెల 21వ తేదీన చిత్తూరు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు జిల్లాలోని ఆశ కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య పిలుపునిచ్చారు. అందులో భాగంగా పట్టణంలోని సత్యగంగమ్మ గుడి సమావేశ మందిరంలో ఆశ వర్కర్ల జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గంగా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, అదనపు పనులకు అదనపు పారితోషకం ఇవ్వాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని, మోడీ తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని పలు డిమాండ్లతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో పార్లమెంట్ ఎదుట లక్షలాది మందితో మహాధర్నా జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తమ కోర్కెలను అంగీకరించక పోతే దేశవ్యాప్తంగా మరొకసారి సార్వత్రికసమ్మెకు కార్మికులు సిద్దమవుతు న్నరని చెప్పారు. 2023 కేంద్రబడ్జెట్‌లో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నిర్ణయం చేసి కార్మికులకు, రైతులకు ద్రోహం చేసిందని విమర్శించారు. పేదలకు ఉద్దేశించిన కేంద్ర పథకాలల్లో భారీగా కోతలు పెట్టి ఆధానికి, అంబానికి దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి ప్రజల ఆస్తిని ధారాదత్తం చేస్తున్నారని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. కరోనా కాలంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఆరోగ్యసేవలు అందించిన ఆశాల న్యాయమైన కోర్కెలను కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించకపోవడం శోచనీయమని వాపోయారు. సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శి గిరిధర్ గుప్తా, సుబ్రహ్మణ్యం, ఆశా జిల్లా అధ్యక్షురాలు కష్ణవేణి, ఆశా కార్యకర్తలు సుబ్బలక్ష్మి, మల్లనూర్, అనురాధ, లక్ష్మి, నాగమ్మ, మంజుల పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

హార్వాడ్డ్ స్కూల్‌లో ప్రచారం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ స్థానిక రామ్‌నగర్ కాలనీలోని హార్వాడ్డ్ స్కూల్‌లో సిఐటియు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై శాసనమండలిలో గళం వినిపించే ఉద్యమనేతలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గంపై ఉందన్నారు. నిరుద్యోగులు, ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసాద్, యుటిఎఫ్ మాజీ నాయకులు సునందనరెడ్డిలు పాల్గొన్నారు.



పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

రంజాన్ ఏర్పాట్ల పై కృతజ్ఞతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రంజాన్ మాసం పురస్కరించుకొని చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని మసీదులకు నిరంతరం నీటి సరఫరా, మసీదు ఆవరణలో పారిశుధ్య పనులు చేయాలని జిల్లాలోని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నారెడ్డికి ముస్లిం వక్ఫ్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు యం.అఫ్జల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మసీదు ఆవరణలోని హోటళ్లకు, పండ్ల దుకాణాలకు లేట్‌నైట్ పర్మిషన్ ఇవ్వాలని జిల్లా పోలీసులకు సూచించారు. ప్రార్థన సమయాలలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. రంజాన్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, మైనార్టీ సంక్షేమ శాఖకు ముస్లింల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీవారికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారికి ఆదివారం ఓ భక్తురాలు కోటి రూపాయలు విరాళం అందజేశారు. హైదరాబాదుకు చెందిన సరోజిని వడ్లమూడి అనే భక్తురాలు శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్టుకు విరాళంగా కోటి రూపాయలను అందజేశారు. దాతల విభాగంలోని సిబ్బందికి డిడిని అందించారు. ఈ సందర్భంగా దాతకు టిటిడి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి నేత కేశినేని నానిలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

పగలు ఉడికించే వేడి.. రాత్రి వణికించే చలి

● వాతావరణ మార్పులతో ప్రజలు ఇబ్బందులు
● పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రత

ప్రజాశక్తి-కార్వేటినగరం: పగటి పూట ఎండ వేడిమి, రాత్రి సమయాల్లో చలితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా పగటి పూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుతుగున్నాయి. రాత్రి వేళల్లో చలిగాలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. ఒక్కోరోజు తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. సాధారణంగా శివ రాత్రి వస్తే శివశివా అంటూ చలితీవ్రత తగ్గుతుందని చెబుతుంటారు. మార్చి నుంచి ఎండలు పెరగడం సహజం అయితే ఎన్నడూ లేని విధంగా కొన్ని రోజులుగా రాత్రి వేళల్లో చలిగాలులు వీస్తున్నాయి.

పగలు భానుడి భగభగ

వారం రోజులుగా క్రమేణా పగటి ఉష్ణోగ్రతలు అధిక మవుతున్నాయి. దాదాపు 30 నుంచి 32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి వేళల్లో అందుకు భిన్నంగా ఉష్ణోగ్రతలు తగ్గిపోతూ చలిగాలులు అధిక మవుతున్నాయి. దీనికి తోడు ఒక్కోసారి ఉదయం పొగమంచు అలుముకుంటుంది. వాతావరణంలో భిన్నమార్పుల కారణంగా చిన్నారులు, వద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.

పెరిగిన విద్యుత్ వినియోగం

గత వారం నుంచి పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుంది. రెండు మాసాలు శీతాకాలం కావడంతో ఏసీ, ఫ్యాన్, కూలర్ వినియోగం తగ్గింది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకంతో విద్యుత్ వినియోగం పెరిగిందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. అలాగే ఆర్వో ప్లాంట్ల వద్ద నీటి కోసం వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరిగింది. పుచ్చకాయలు, కొబ్బరిబోండాలు, శీతలపానీయాల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి



వాతావరణంలో మార్పుకారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తగినంతగా మంచినీరు తాగాలి. ముఖ్యంగా చిన్నారులు, వద్దులు తీసుకునే ఆహారంలో జాగ్రత్తలు వహించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎక్కువగా బయట తిరగడం మంచిది కాదు. వాంతులు, విరేచనాలు వంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

డాక్టర్ రవిరాజు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

మదర్ థెరిసా సీబీఎస్ఈ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని మదర్ థెరిసా సీబీఎస్ఈ పాఠశాలలో రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి ఎడిఫై స్కూల్ కరస్పాండెంట్ ప్రణీత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన విషయాలను బోధిస్తారు కానీ మదర్ థెరిసా పాఠ్యాంశాలతో పాటుగా, శారీరక దారుఢ్యం పెంపుదలకు, మానసిక వికాసానికి ఎన్నో పాఠ్యాంశేతర కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాల యాజమాన్యం గొప్పదనం గురించి వివరించారు. అంతేకాకుండా తల్లిదండ్రులు విద్యార్థులను ఒకరితో, ఒకరిని పోల్చడం సరికాదని, ప్రతి విద్యార్థిలో నిగూఢమైన శక్తిసామర్థ్యాలను గుర్తించి, విద్యార్థి దశలో వారిని ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ఎం.రవీంద్ర బాబు 2022-23 గాను ఉత్తమ ప్రతిభ కనబరచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన ఎనిమిదో తరగతి విద్యార్థిని వి.తేజల్‌ను అభినందించి సత్కరించారు. సంగీత, సాహిత్య, సాంస్కతిక కార్యక్రమాలు విద్యార్థినీ విద్యార్థులను అలరించాయి. శ్రావణి యాంకరింగ్ ఆహుతులను చక్కగా అలరించింది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ సునీల్, డైరెక్టర్ శ్రేయ, పాఠశాల డీన్ వై.మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ డేవిడ్, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

ఘనంగా పశువుల పండుగ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంటలో శ్రీ పద్మావతి అండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం పశువుల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. జనంతో జనసంద్రంగా మారిన కొమరగుంట వందల సంఖ్యలో పశువులతో నిండిపోయింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పశువుల పండగ గ్రామస్తులు, యువకులు కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఓ పశువు ప్రమాదవశాత్తు సమీపంలోని బావిలో పడింది. దీంతో అందరూ కలిసి రక్షించారు. కానీ ఆ పశువు పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

భానుడి కిరణాలతో ప్రకాశించిన గార్గేయ లింగేశ్వరుడు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నంజంపేట గార్గేయ నది ఒడ్డున 2 రోజుల క్రితం వేదమంత్రాల నడుమ అర్చకులచే ప్రతిష్టింపబడిన శ్రీ గౌరీదేవి గార్గేయ వాయు లింగేశ్వర స్వామిపై ఆదివారం ఉదయం భానుడి కిరణాలు పడటంతో పరిసర ప్రాంతాలు పులకరించిపోయాయి. ఓం నమ శ్శివాయ అన్న నామంతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు హారతులను అందజేశారు. సూర్యకిరణాలు లింగాన్ని తాకిన విషయం గ్రామంలో తెలియడంతో భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

లోకేష్.. నోరు అదుపులో పెట్టుకో

ప్రజాశక్తి-సోమల: యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ బాబు పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై లోకేష్ నోరు అదుపులో పెట్టుకో అని మండల స్థాయి వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో అభివద్ధి పూర్తిస్థాయిలో 100% జరుగుతూ వస్తోందన్నారు. మంత్రి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రజల కోసం, పేదల కోసం నిరంతరం ఆలోచించి ప్రతి ఒక్కరికీ మేలు చేకూరేలా పార్టీలకు అతీతంగా కార్యక్రమాలు చేపట్టారన్నారు. అవగాహనా లోపంతో లోకేష్ వాగుతున్నారని, మంత్రి అనుభవమంత వయస్సు కూడా లేని లోకేష్ ఆయనపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. మళ్లీ ఇలాంటి ఆరోపణలు పునరావతమైతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈశ్వరయ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు నాగేశ్వరరావు, మోహన్, మండల గహ సారథుల అధ్యక్షులు రాసెట్టి మధు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, వైసీపీ నాయకులు వరదం వెంకటరమణ, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనులవిందుగా కమనీయుడి కల్యాణం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవం భక్తులను కనువిందు చేసింది. టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారి విగ్రహాలను పుష్పాలతో అలంకరించి, వేలాది మంది భక్తుల నడుమ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఉప్పరపల్లి, ఆవులపల్లి, అన్నెమ్మ గారి పల్లి, నంజంపేట, సోమల, సదుం గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవానంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై పురవీధులలో ఊరేగించారు.

చేతి బోర్లు బాగు చేయాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: గ్రామాల్లో చేతి బోర్లు మరమ్మత్తు చేయకపోవడంతో తాగునీటికి ప్రజల అవస్థలు పడే అవకాశం ఉంది. ఇప్పటికే ఎండలు ఎక్కువ కావడంతో మండలంలో కొన్ని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలిగితే ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం చేతి బోర్లతో తాగు నీరు సరఫరా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి తాగునీరు తీసుకువస్తున్నారు. ప్రభుత్వం మండలంలోని గ్రామాల్లో సుమారు 350 పైగా చేతి బోర్లు వేశారు. ప్రస్తుతం వాటిలో 200కు పైగా చేతి బోర్లు మరమ్మ త్తుకు గురైపోయాయి. దీంతో వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీరు సమస్యలు అరికట్టాలంటే మరమ్మత్తుకు గురైన చేతిపంపులను వినియోగంలోకి తెస్తే కాస్త తాగునీటి సమస్యలు రావని మండల ప్రజలు తెలుపుతున్నారు. పాలసముద్రం దళితవాడలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి సమస్యలు మండలంలో జరగకుండా ఉండాలంటే మర మ్మత్తుకు గురైన చేతి పంపులను మరమ్మత్తు చేయాలని ప్రజల కోరుతున్నారు. నరసింహపురం, గంగమ్మపురం, తిరుమల రాజపురం పంచాయతీ తమిళనాడు సరిహద్దులో ఉన్నందున ఇక్కడ కూడా సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మండల స్థాయి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎంపీడీవో విద్యావతి: మండలంలోని చేతిబోర్ల మరమ్మత్తు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. అధికారులు నిధులు మంజూరు చేస్తే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

శేష వాహనంపై ఊరేగిన లక్ష్మీనరసింహ స్వామి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఎస్ఆర్ పురం మండలంలోని మంగుంట గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వెంకటాచలం అయ్య తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాతం, అభిషేకం, మహ మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం 9 గంటల నుంచి యాగశాల ప్రవేశం, ఆరాధన, గణపతి పూజ, రక్షాబంధన, వాసుదేవా పుణ్యా వచనం, కలశ ఆరాధన, అంకురార్పణ హోమం, వాస్తు హోమం, లఘు పూర్ణాహుతి, మహా మంగళహారతి, కళ్యాణోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శేష వాహనంపై లక్ష్మీనరసింహ స్వామిని ఊరేగించారు. లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే అర్చకులను టిటిడి శాలువాలతో గుణశేఖర్ నాయుడు సత్కరించారు. హరికథ ఉభయదారులుగా పిల్లిగుండ్లపల్లి గుణ శేఖర్ నాయుడు కుటుంబ సభ్యులు, అన్నదాన ఉభయ దారులుగా ఎంఈఓ గిరివర్ధన్ కుటుంబ సభ్యులు శేషాద్రి రెడ్డిలు వ్యవహరించినట్లు ఆలయ ధర్మకర్త, ఎస్ఆర్ పురం జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి, అర్చకులు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

నూతన వన్నెకుల క్షత్రియ కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: నూతన వన్నెకుల క్షత్రియ సంఘ కార్యవర్గం ఎంపిక చేసినట్టు గౌరవ అధ్యక్షులు సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వన్నెకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశానికి మండలంలోని వన్నెకుల క్షత్రియులు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా సురేష్, మండల అధ్యక్షుడుగా హేమగిరి, ఉపాధ్యక్షుడుగా శంకర్, జాయింట్ కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా దేవేంద్ర, ఆర్గనైజింగ్ కార్యదర్శి జయపాల్, ప్రచార కార్యదర్శిగా ఎం.కనకం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన్నెకుల, క్షత్రియులను గుర్తించిందన్నారు. మండలంలోని వన్నెకుల, క్షత్రియులు నాపై నమ్మకం ఉంచి గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కుల సంఘం అభివద్ధికి నిత్యం కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వన్నెకుల క్షత్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభంజనంలా యువగళం పాదయాత్ర

ప్రజాశక్తి-చౌడేపల్లె: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర ప్రస్తుతం అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గంలో కొనసాగు తోంది. ఆదివారం చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపి, ఆయన వెంట నడిచారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనంలా సాగుతోందన్నారు. అన్నివర్గాల ప్రజలు ఈ పాదయాత్రలో స్వచ్చందంగా పాల్గొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసమే ఈ పాదయాత్ర సాగుతోందన్నారు. ప్రజల కష్టాలను నేరుగా ఆలకిస్తూ యువనేత ముందుకు సాగుతున్నారని, ఆయనతో కలిసి పాదయాత్ర చేయడం జీవితంలో మర్చిపోలేనన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా టీడీపీకి బ్రహ్మరథం పట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో మండల టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులపై అగ్రవర్ణాల దాడి

ప్రజాశక్తి-రేణిగుంట: ఆర్.మల్లవరం పంచాయతీలోని మల్లవరం గిరిజన కాలనీలోని గిరిజనులపై ఎగువ మల్లవరం గ్రామానికి చెందిన అగ్రవర్ణాలకు చెందిన వందలాది మంది ఆదివారం దాడి చేసి వారిని గాయపరిచారు. ఓ గిరిజన మహిళ ధరణి తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను తిరుపతి రుయాకు తరలించారు. గిరిజనులపై ఎగువ మల్లవరం అగ్రవర్ణాలు కలిసి దాడి చేయడాన్ని దుర్మార్గమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. హరినాథ్, కెవిపిఎస్ మండల కార్యదర్శి కాంజేరి సెల్వరాజు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణిగుంట ఎగువ మల్లవరం గిరిజనులపై అగ్రవర్ణాలు దాడి దుర్మార్గమైందని.. కుల వివక్షతకు నిదర్శనమన్నారు. 2022 సంవత్సరంలో ఇలాగే ఎగువ మల్లవరం అగ్రవర్ణాలు శవాన్ని తీసుకొచ్చి ఈ ఎస్టీ కాలనీలో పూడ్చడానికి ప్రయత్నం చేస్తే ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆనాడు గిరిజనులకు అండగా నిలబడి అడ్డుకోవడం జరిగిందన్నారు. రేణిగుంట తహశీల్దారు శివప్రసాద్, పోలీస్ అధికారులు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ఎస్టీ కాలనీకి విచ్చేసి గిరిజనుల తరఫున అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఆనాడు అగ్రవర్ణాలపై పోలీసులు కేసు నమోదు చేసి ఉంటే నేడు ఇలాంటి సంఘటన జరిగేది కాదని తెలిపారు. ఇప్పటికైనా గిరిజనులపై దాడి చేసిన ఎగువ మల్లవరం వందలాదిమంది అగ్రవర్ణాలపై ఎస్సీ- ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని.. అక్కడ కాపురం ఉండే గిరిజన తెగలకు చెందిన యానాదుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మల్లవరం గ్రామంలో స్థానికంగా కాపురం ఉన్న ఎస్టీలపై మల్లవరం గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు గ్రామంలోని ఎస్టీలపై దాడి చేసి ఎస్టీలను బతికుండగానే గుంతలో తోసి మట్టి పోసి పూడ్చడానికి ప్రయత్నం చేశారు. వెంటనే అక్కడున్న కొంతమంది ఎస్టీలు అమ్మాయిని కాపాడే ప్రయత్నం చేసి పైకి లాగారు. అప్పటికీ కనికరం లేకుండా అగ్రవర్ణాలకు చెందిన వారు ఎస్టీలు కాపురం ఉన్న ఇళ్ల పైకప్పులతో సహా కూల్చేసే ప్రయత్నం చేసి కూల్చారు. గుడిసెలకు నిప్పు పెట్టడానికి ప్రయత్నం చేశారు. అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన వారిని కొట్టి భయాందోళనకు గురి చేశారు. అగ్రవర్ణాల దాడిలో గాయపడిన గిరిజన మహిళ ధరణిని తిరుపతి రుయా హాస్పిటల్ కు వెంటనే తరలించడంతో ప్రాణనష్టం జరగకుండా ప్రమాదం నుండి తప్పిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకులు తెలిపారు.

పెన్షన్ ఇప్పించండి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: 4 సంవత్సరాలుగా అధికారుల చుట్టూ, నాయకుల చుట్టూ తిరుగుతున్నా వద్ధాప్య పెన్షన్ అర్హులుగా ఉన్నా ఇంతవరకు పెన్షన్ అందలేదని రామకృష్ణ ఆరోపించాడు. అతని వివరాల మేరకు... మండలంలోని కమ్మనపల్లి పంచాయతీ పరిధిలో రామ కష్ణ(66) నివాసం ఉంటున్నాడు. స్థానిక వాలంటరీతో తెలిపినా, మండల అధికారులకు వినతిపత్రం సమర్పించినా ఫలితం లేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వద్ధాప్య పెన్షన్ అందేలా చూడాలని ఆయన కోరుతున్నారు.

ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: డాక్టరు బిఆర్ అంబేద్కర్ తల్లిదీవెన ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో టాటా ట్రస్టు, ఎస్‌విఐసిసిసెఆర్ వారి సహకారంతో ఆదివారం ఆటో డ్రైవర్లకు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక విష్ణు నివాసం ఎదురుగా ఉన్న ఫ్రీబస్సు స్టాప్ వద్ద జరిగిన కార్యక్రమంలో సుమారు 500మందికి ఉచితంగా బిపి, షుగర్, డెంటల్, క్యాన్సర్, హెచ్‌ఐవి, పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, హేమంత్ కుమార్, వెంకటేష్, జానీ, భాస్కర్, శ్రీరాముల నాయుడు, అనీఫ్, సామ్రాజ్ గంగాధరం, వెంకటేష్ వాసు, శీను పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోని పురాతన కట్టడాలకు సంబంధించి, చారిత్రాత్మకమైన చరిత్ర లభ్యమైందని, పురావస్తుశాఖ ద్వారా మరింత లోతుగా అధ్యయనం చేస్తే, ప్రపంచంలోనే సంచలనమైన నిజాలు వెలుగులోకి వస్తాయని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తాతయ్యగుంట గంగమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా పురాతన స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో శాశ్వత రాతికట్టడంతో ఆలయ నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పురాతన రాతిస్తంభాలపై పరిశోధనలు చేసి వాటి చరిత్రను తెలియజేయాలని కోరడంతో ఢిల్లీకి చెందిన పురావస్తుశాఖ నిపుణులు తిరుపతికి విచ్చేసి ఆధారాలను సేకరించి పరిశోధనలు ప్రారంభించారు. పల్లవుల కాలం, చివరలో ఆలయనిర్మాణం జరిగి ఉంటుందని, నిర్మాణం పూర్తిగా వైష్ణవ ఆలయనిర్మాణానికి అనుగుణంగా జరిగినట్లు పురావస్తు శాఖ నిపుణులు అభిప్రాయపడ్డారు. పరిశోధనల తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని వారు వెల్లడించారు.

ఇంటి యజమానికి తెలియకుండా 20 ఓట్లు నమోదు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విచిత్రాలు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: ఇంటి యజమానికి తెలియకుండానే ఇంట్లో 20ఓట్లు నమోదు కావడం చూసి ఆ ఇంటి యజమాని నోరెళ్ల బెట్టారు. తిరుపతి నగరంలోని రాఘవేంద్ర నగర్‌లోని ఇంటి నెంబర్ 7/18లో 20 ఎమ్మెల్సీ ఓట్లు నమోదు అయినట్లు సిఐటియు కార్యకర్తల సర్వేలో వెల్లడైంది. రాఘవేంద్రనగర్‌లోని సొంత ఇంటిలో... 15ఏళ్లుగా కాపురం ఉంటున్న ఓ సాదాసీదా మహిళ ఇంట్లో అక్రమంగా ఆమెకు తెలియకుండానే వైసీపీ నేతలు పట్టభద్రుల ఓట్లను నమోదు చేశారు. తిరుపతి నగరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులు పలు అక్రమ పద్ధతులకి పాల్పడుతున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తీవ్రంగా విమర్శించారు. అధికారుల ఆమోదం లేకుండా ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తిరుపతి నగరంలోని 50 డివిజన్లలో పెద్దఎత్తున అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించారని ఆరోపించారు. పలు సందర్భాలలో, సమావేశాలలో దొంగఓట్ల తీవ్రతను పదేపదే అధికారుల దష్టికి తీసుకువెళ్లినా అధికారులు పట్టించుకోని ఫలితంగానే దొంగఓట్ల తీవ్రత పెరిగిందని ఆయన తీవ్రమైన విమర్శ చేశారు. తక్షణం అఖిలభారత, రాష్ట్రస్థాయి ఎన్నికల కమిషన్‌లు జోక్యం చేసుకొని సమగ్రవిచారణ జరిపించాలని, అనర్హుల ఓట్లను రద్దు చేయాలని, అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడి మృతి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని తమ్మి నాయుడు పల్లికి వెళ్లే దారిలో ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మల్లయ్య (73) ను ద్విచక్రవాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు... మల్లయ్య కూలీ పనులు చేసుకుని జీవనాధారం సాగించేవాడు. తన స్వగ్రామం కురవపల్లికి నడిచి వెళుతుండగా పేగలవారి పల్లి గ్రామానికి చెందిన సురేంద్ర అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెనుక వైపు నుండి ఢీకొనడంతో వద్దుడు అక్కడికక్కడే మతి చెందాడు. సురేంద్ర పక్కనే ఉన్న రాయిపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం అతన్ని ప్రజలు చికిత్స కోసం పీలేరు ఆసుపత్రికి తరలించారు. వారు ఆపై మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: స్థానిక కేశవాయన గుంటలోని గోవిందరాజు వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో జరిగింది. అనంతరం 2023 సంత్సరానికి సంబంధఙంచి నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డిఎస్‌పి పంతుల శంకర్ వ్యవహరించారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. అసోసియేట్ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పిసి రాయులు, అధ్యక్షులుగా రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులుగా కె. ఆర్ముగం, ఎం.జనార్ధన్ రెడ్డి, ఎంఆర్.భారతి, ప్రధాన కార్యదర్శిగా కె.భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా కె. విజయ భాస్కర్ రెడ్డి, ఏ. గోపి యాదవ్, కె. ప్రసాద్. కోశాధికారిగా జి. పోతప్ప, అడిషనల్ కోశాధికారిగా ఎస్ షాబుద్దీన్, గౌరవ సలహాదారులగా డాక్టర్ విఎస్ఆర్ ఆంజనేయులు, కె. రఘురామిరెడ్డి. పి. సుధాకర్ రెడ్డి. పి. భాస్కర్ రెడ్డి, ఎల్. నాగరాజు నాయుడు, బి. కాటమరాజు (ట్రాఫిక్ డిఎస్పీ), దన్నాసి వెంకట కిషోర్ (రిటైర్డ్ డిఎస్పీ) జాలీ వాకర్‌గా సుబ్రమణ్యంరెడ్డితో పాటు మరో 11 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అలాగే అసోసియేషన్ తరపున పలు సేవాకార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు.

8న మహతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టిటిడి ఆధ్వర్యంలో ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహతిలో నిర్వహించనున్నట్లు పిఆర్‌ఓ డాక్టరు టి.రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా డాక్టరు కె.రాజేశ్వరి మూర్తికి శ్రీపద్మావతి విద్యాయప్రకాశిని అవార్డును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో శ్రీశక్తి పీఠదీశ్వరి రమ్యానంద భారతీస్వామి, రేణిగుంట ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చర్ క్లస్టర్ సీఈవో గౌతమి, సిఐడి ఎస్‌పి సరిత, అంతర్జాతీయవ హాకీక క్రీడాకారిణి రజనీ, జాతీయ ఉత్తమ మహిళ రైతు పురస్కారాన్ని గెలుచుకున్న ఓబులమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త రత్నగ్రూప్ సంస్థ ఛైర్‌పర్సన్ రత్నారెడ్డిలను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిటిడి మహిళా ఉద్యోగులు యోగాతో పాటు సామాజిక, పౌరాణిక ప్రదర్శనలు, శ్రీకృష్ణతులాభారం, నేటి మహిళాస్కిట్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ప్రవీణ్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా ఎలమంచిలి ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనరు ఆర్.శ్రీధర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేషణ్ కోశాధికారి శశికాంత్ హజరయ్యారు. ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు ఎండి తయూబ్, ఎస్. తేన్మయి వ్యవహరించారు. కమిటీ నూతన ఛైర్‌పర్సన్‌గా శాంతారెడ్డి, అధ్యక్షులుగా యలమంచిలి ప్రవీణ్, కార్యదర్శిగా రాగుల శ్రీధర్, కోశాధికారిగా జెవిసిహెచ్‌ఎస్ సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంరద్భంగా నూతన అధ్యక్షులు వై.ప్రవీణ్ మాట్లాడుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా క్రీడాకారులలో ఊహించినంత అభివృద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరికీ సహకారంతో క్రీడలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తమను ఎన్నుకున్న ప్రతి ఒక్కరుకు కృతజ్ఞతలు తెలిపారు. చీఫ్ ప్యాట్రన్ ఈశ్వర్ ప్రకాష్, వైఎస్ బాబు, జిల్లాలోని 23 క్రీడాసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

'ప్లాటినమ్ ఇవారా' సరికొత్త ఆభరణాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అతి సున్నితమైన శ్రేణి ప్లాటినం ఆభరణాలను ప్లాటినమ్ ఇవారా అందిస్తోంది. ఇవి మీ వ్యక్తిగత శైలి ప్రకటనను మరింత ఉన్నతంగా సంక్లిష్టమైన, సొగసైన డిజైన్లతో మరింత ఉన్నతంగా మారుస్తుంది. తమ జీవితంలోని ప్రతి అంశాన్ని స్వీకరిస్తునే తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే నేటి తరపు అమ్మాయిల్లా, స్థిరంగా ఉంటే ప్లాటినం తన చెక్కుచెదరని రూపం. ఆకృతిని నిర్వహిస్తుంది. ప్లాటినం 95శాతం స్వచ్ఛతతో తీర్చిద్దిదబడిన ఈ కలెక్షన్‌లోని ప్రతి ఆభరణం ఓప్రత్యేక భావాన్ని వ్యక్తీకరించడం మాత్రమే కాదా, నేటి ఆధునిక, ప్రగతిశీల మహిళలను సైతం నివ్వెరపరుస్తుంది. ఆ కలెక్షన్లలో ఆకర్షనీయమైన నెక్లెస్‌లు, ఆకట్టుకునే రిస్‌టవేర్, సంక్లిష్టమైన ఆకృతి కలిగిన చెవి రింగులు, సొగసైన ఉంగరాలు ఉంటాయి. ఈ తాజా కలెక్షన్ దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన రిటైల్ స్టోర్స్‌లో లభ్యమవుతాయని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్లాటినమ్ ఇవారా ప్రతినిధి ఒక ప్రకటనలో కోరారు.

శ్రీవారికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారికి ఆదివారం ఓ భక్తురాలు కోటి రూపాయలు విరాళం అందజేశారు. హైదరాబాదుకు చెందిన సరోజిని వడ్లమూడి అనే భక్తురాలు శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్టుకు విరాళంగా కోటి రూపాయలను అందజేశారు. దాతల విభాగంలోని సిబ్బందికి డిడిని అందించారు. ఈ సందర్భంగా దాతకు టిటిడి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.